మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 227
పేజీలు : 3

బుధవారం 18 మార్చి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook


## సామర్థ్యం ఉన్నా...

## 40% పట్టభద్రులకు

# ఉద్యోగాలు లేవు







- 11 మిలియన్ల మంది నిరుద్యోగులు
- దేశంలో సమస్యపై కీలక నివేదిక

**టీ మీడియా ,మార్చ్ 17, ఢిల్లీ బ్యూరో :**

దేశంలో నిరుద్యోగంపై కీలక నివేదిక వెలువడింది. భారత్‌లో 20-29 ఏళ్ల మధ్య వయసున్న 63 మిలియన్ల మంది పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నట్లు తేలింది. ఈ పట్టభద్రుల్లో ఏడు శాతం మందే గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నట్లు వెల్లడైంది. ఈ మేరకు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' పేరిట తాజాగా నివేదిక విడుదల చేసింది.

### స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక ప్రకారం

పట్టభద్రుల్లో నిరుద్యోగం అధికంగానే ఉంది. 15-25 ఏళ్ల మధ్య వయసు వారిలో దాదాపు 40 శాతం, 25- 29 ఏళ్ల మధ్య వయసు వారిలో 20 శాతంగా నిరుద్యోగం ఉంది. తమ గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు అతి కొద్ది మంది మాత్రమే స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నారు. ఇటీవలి సంవత్సరాలలో పట్టభద్రుల జనాభా పెరగడం వల్ల నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమైంది.

### పట్టభద్రుల సంఖ్య పెరిగింది

కొన్ని దశాబ్దాలుగా దేశంలో యువ జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది. అలాగే ఉన్నత విద్యనభ్యసించేవారి సంఖ్య కూడా పెరిగింది. దీంతో యువ పట్టభద్రుల సంఖ్యలో కూడా పెరుగుదల కనిపించింది. 2023 నాటికి 20- 29 ఏళ్ల మధ్య వయసు ఉన్న 63 మిలియన్ల పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా అంతరాలను పూడ్చడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. ఉన్నత విద్యలో మొత్తం నమోదు నిష్పత్తులు దేశ అభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఉన్నాయి. లింగ, కుల ప్రాతిపదికన విద్యను పొందడంలో ఉన్న సామాజిక, ఆర్థిక అడ్డంకులు తగ్గాయి. దాని ఫలితంగా భారత్‌లో కార్మిక మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న శ్రామిక శక్తి మరింత సమర్థవంతంగా ఉంది" అని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదికలో పేర్కొంది.యువ పట్టభద్రుల్లో నిరుద్యోగం రేటు అధికంగా ఉందని నివేదికలో తేలింది. ఉన్నత విద్య చదివే యువకులు సంఖ్య 2017లో 38 శాతం ఉండగా, అది 2024 చివరి నాటికి 34 శాతానికి పడిపోయిందని వెల్లడించింది. వీరిలో అధిక శాతం మంది తమ కుటుంబ పోషణ కోసం చదువును మానేస్తున్నారని స్పష్టం చేసింది. "చాలా మంది యువకులు చదువు మానేయడానికి చెప్పే అత్యంత సాధారణ కారణం కుటుంబాన్ని పోషించడం కోసమే. 2017లో ఈ కారణాన్ని పేర్కొన్న వారి వాటా 58 శాతంగా ఉంది. 2023 నాటికి ఇది 72 శాతానికి పెరిగింది" అని నివేదికలో వెల్లడైంది.2004-2025 నుంచి 2023 వరకు ఏటా సుమారు 50 లక్షల మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తున్నారని నివేదిక పేర్కొంది. వారిలో కేవలం 28 లక్షల మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని వెల్లడించింది. వీరిలో ఇంకా చాలా తక్కువ మంది మాత్రమే మంచి జీత భత్యాలు పొందే ఉద్యోగాలను సంపాదిస్తున్నారని స్పష్టం చేసింది. ఇది పట్టభద్రులలో పెరుగుతున్న నిరుద్యోగానికి, ఆదాయ వృద్ధి మందగించడానికి దోహదపడిందని తెలిపింది.ఉద్యోగం పొందే సమయంలో నాన్ గ్రాడ్యుయేట్స్‌తో పోలిస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారి జీతాలు ఎక్కువగా ఉంటాయి. నాన్ గ్రాడ్యుయేట్స్‌తో పోలిస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారి శాలరీ రెట్టింపు ఉండొచ్చు. ఉద్యోగ అనుభవం పెరుగుతున్న కొద్దీ ఈ శాలరీ వ్యత్యాసం మరింత పెరుగుతుంది. అయితే, యువ పట్టభద్రులు ఉద్యోగ ప్రారంభంలో తక్కువ జీతాన్ని పొందుతున్నారు" అని 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక పేర్కొంది.

## బహిరంగ వేదికపై ముఖ్యమంత్రి సంతకం చేసిన

# దస్త్రం ఏమైంది



- కేటీఆర్

**టి మీడియా, మార్చి 17 ,హైదరాబాద్ బ్యూరో :**

'నేనే రాజు నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకుపోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో కేటీఆర్? మాట్లాడారు. ఎన్నికల హామీ దస్త్రంపై ముఖ్యమంత్రి సంతకం చేశారని 2023 సంవత్సరం నాటి గవర్నర్ ప్రసంగంలో ఉందని, సంవత్సరాలు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది? ప్రశ్నించారు. తొలి క్యాబినెట్‌లోనే 6 హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని అన్నాని గుర్తు చేశారు. బహిరంగ వేదికపై ముఖ్యమంత్రి సంతకం చేసిన దస్త్రం ఏమైందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ పార్టీ మాటలు ఎవరు నమ్ముతారు? నిలదీశారు. మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### 7,000 ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా

కాంగ్రెస్ నాయుకులు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. 2023 సంవత్సరంలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46 లక్షలు అని, తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక 7,000 ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా? అని నిలదీశారు. ఉద్యోగాలు ఎందుకు తగ్గాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టామని, మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని తెలిపారు.

## ఆస్పత్రిపై

# పాక్ వైమానిక దాడి

### పాక్ వైమానిక దాడిలో 400 మంది మృతి

**టి మీడియా, మార్చి 17 , కాబూల్ :**

అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియోలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

### పాక్ వైమానిక దాడిలో 400 మంది మృతి



కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) పాక్ వైమానిక దాడి జరిపిందని ఆఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఫ్గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఫ్గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు.ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేయలేదు.

### ఖండించిన పాక్

కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఫ్గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

# గ్యాస్ సరఫరా

### సీఎం చంద్రబాబు ఆదేశాలు



**టి మీడియా, మార్చి 17 , అమరావతి :**

ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత ఏర్పడింది. భారత్‌లోనూ చాలా రాష్ట్రాల్లో గ్యాస్ లేక హోటల్‌లు, రెస్టారెంట్‌లు మూతపడ్డాయి. ఈ క్రమంలోనే ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రానికి గ్యాస్ సరఫరా అందించే అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారుల సహా పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా అధికారులకు సీఎం చంద్రాబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని.. మరికొన్ని మెట్రిక్ టన్నుల గ్యాస్ అందుబాటులోకి రాబోతోందని తెలిపారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవని.. ఆస్పత్రులకు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని సూచించారు.రాష్ట్రంలో మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని.. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా, ప్రజలు ప్యానిక్ కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్స్ లభ్యత పెరిగేలా చూడాలని..గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలన్నారు.రాష్ట్రంలో మరింతగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరించే అంశంపై దృష్టి సారించాలన్నారు. ఏపీలోని కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని.. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

# పీసీసీ అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని

## ఇష్టాగోష్టిలో... మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**టీ మీడియా, మార్చి 17,హైదరాబాద్ బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేచ్ఛారాజకీయాలకు మారుపేరు అనే నానుడి ఉంది. దానికోసం ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదు. ఆ పార్టీ నాయకులే అప్పుడప్పుడు బయటపెడుతుంటారు. అదే దిశగా ఇప్పుడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.ఎప్పుడూ జనంలో ఉండే జగ్గారెడ్డి మాస్ లీడర్ అని, ఆయనను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జగ్గారెడ్డి మరో పీజేఆర్ అంతటి వారని మెచ్చుకున్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటాడని కితాబిచ్చారు. జగ్గారెడ్డి తెలంగాణ పీసీసీ చీఫ్ అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలవడం ఖాయమని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. టీపీసీసీ చీఫ్‌గా ఒకసారి ఎన్నికైతే 3 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం మహేశ్?కుమార్ గౌడ్ టీపీసీసీగా వ్యవహరిస్తున్నారు.

మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపు

జగ్గారెడ్డి అసలు పేరు తూర్పు జయప్రకాశ్ రెడ్డి. ఈయన సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2018లో గెలుపొందారు. అంతకు ముందు బీజేపీ తరఫున మున్సిపల్ ఛైర్మన్‌గా రాజకీయం జీవితం ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి 2004లో, వైఎస్ రాజశేఖర్?రెడ్డి హయాంలో(2009) కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2023లో జరిగిన ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి బరిలో దిగి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్? చేతిలో ఓటమిపాలయ్యారు.అయినా కూడా కాంగ్రెస్? పార్టీ జగ్గారెడ్డి భార్య నిర్మల జగ్గారెడ్డికి టీజీఐఐసీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పదవిని ఇచ్చింది. ప్రస్తుతం ఆమె ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. ఆయన ఒకవేళ ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా మంత్రి అయ్యేవారని విశ్లేషకులు గుర్తుచేస్తుంటారు. జగ్గారెడ్డి ఫిబ్రవరి నెలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు హల్‌చల్ చేశారు. పోలీసులపై బూతుపురాణంతో విరుచుకుపడ్డారు. ఆ వీడియోలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి.జగిత్యాల కాంగ్రెస్‌లో మంటలు : మరోవైపు జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్‌లో మంటలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తున్నాయి. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్? రెడ్డి పార్టీ మారే దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాను పార్టీ మారాలని ఆలోచించేందుకు పూర్తి కారణం ప్రస్తుత జగిత్యాల ఎమ్మెల్యే సంజయేనని జీవన్‌రెడ్డి మీడియాముఖంగా స్పష్టం చేశారు. ఎంత ఇబ్బంది ఉంటే పార్టీ మారాలని ఆలోచిస్తున్నానో అర్థం చేసుకోవాలని పార్టీ నాయకత్వానికి సూచించారు. కాంగ్రెస్‌తో తనది 40 ఏళ్ల బంధమని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని చెప్పారు.2014లో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తనకు ప్రజలు అవకాశం ఇచ్చారన్న జీవన్ రెడ్డి ప్రస్తుత శాసన సభ్యుడు సంజయ్ ఇక్కడి ప్రజల అభివృద్ధి హక్కును సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సంజయ్ వక్రమార్గాన పోతే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో హర్షించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని వదిలితే ఫ్లెక్సీలు ఏంటని, పూర్తిగా అన్నీ మారతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆఫీసు నుంచి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు తొలగించడంపై ఈ కామెంట్స్ చేశారు. ఒకసారి కాంగ్రెస్ పార్టీని వీడితే తదుపరి ఏ పార్టీలో చేరాలో ఆలోచిస్తానని ఆయన వివరించారు.

మున్సిపల్? పీఠం ఆయన వర్గానికే

బీఆర్?ఎస్? పార్టీలో గెలిచి కాంగ్రెస్?లో సంజయ్? చేరడాన్ని మొదటి నుంచి జీవన్? రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. బీఆర్?ఎస్? పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టినట్లు పలు రకాల ఆరోపణలు చేశారు. మున్సిపల్? ఛైర్మన్ పదవిని కూడా తన వర్గానికి ఇవ్వకుండా చేశారని బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండండి

• రోహిత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధిష్ఠానం చర్యలు



**టి మీడియా, మార్చి 17 ,హైదరాబాద్ బ్యూరో :**
మాదక ద్రవ్యాల వినియోగం ఆరోపణల నేపథ్యంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన పార్టీ అధిష్ఠానం ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమా భరత్ కుమార్ ఈ మేరకు నోటీసు ఇచ్చారు. ఈ అంశం విస్తృతంగా మీడియాలో ప్రచారం పొందడం వల్ల పార్టీ ప్రతిష్ఠకు, ప్రజల్లో ఆందోళనకు దారితీసిందని నోటీసులో పేర్కొన్నారు.

**నైతిక విలువలకు కట్టుబడి ఉన్నాం**
భారత రాష్ట్ర సమితి పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టబద్ధమైన నిబంధనలు, నైతిక విలువలను పాటించడంలో కట్టుబడి ఉందని తెలిపారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. రోహిత్ రెడ్డి ప్రమేయంపై వచ్చిన ఆరోపణలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉండటంతో ఈ విషయాన్ని పార్టీ అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోపు స్పష్టమైన, సమగ్ర లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని రోహిత్ రెడ్డిని ఆదేశించారు.

**నోటీసు లేకుండానే తగిన క్రమశిక్షణా చర్యలు**
ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యకలాపాల్లో రోహిత్?రెడ్డి పాల్గొనకుండా ఉండాలని కూడా ఆదేశాలు ఇచ్చామని భరత్ కుమార్ పేర్కొన్నారు. నోటీసుకు గడువులోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి అదనపు నోటీసు లేకుండానే తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

**ప్రత్యేక విచారణ బృందం సిట్ ఏర్పాటు**
ఇదిలా ఉండగా, మొయినాబాద్ ఫామ్?హౌస్ డ్రగ్స్ కేసులో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసు మూలాలను, అంతర్జాతీయ సంబంధాలపై దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక విచారణ బృందం సిట్‌ను ఏర్పాటు చేయనుంది. సిట్ ఏర్పాటు చేస్తూ ఇవాళ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది.

**ఫామ్‌హౌస్ వేదికగా జరిగిన అంశాలపై విచారణ**
రాజేంద్రనగర్ డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో ఈ సిట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేసును అన్ని కోణాల్లో విచారణ చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శనివారం ఫామ్?హౌస్‌లో నిర్వహించిన పార్టీలో డ్రగ్స్ వాడినట్లు నిర్ధారణ కావడం, విచారణకు వెళ్లిన పోలీసులపై కాల్పులు జరపడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌లో గతంలోనూ ఇలాంటి అసాంఘిక ఘటనలు జరిగాయన్న సమాచారం ప్రభుత్వానికి చేరడంతో ఈ ఫాంహౌస్ వేదికగా జరుగుతున్న, జరిగిన అంశాలపైనా సిట్ విచారణ చేయనుంది.

**పలు అంశాలపై ఆరా**
రోహిత్ రెడ్డి పార్టీకి ఎవరెవరు హాజరయ్యారు? డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా చేశారు? డ్రగ్స్‌తో పాటు అసలు ఫాంహౌస్‌లో ఎలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి? గతంలో ఎవరైనా ప్రముఖులు ఇక్కడికి వచ్చారా? వస్తే వారికి ఎలాంటి పార్టీ ఇచ్చారు? ఇదే తరహాలో ఎన్ని పార్టీలు జరిగాయి? అన్న కోణంలో సిట్ విచారణ చేసే అవకాశం ఉంది. డ్రగ్స్ దందాతో పాటు దుబాయ్‌కు ఉన్న సంబంధాలపైనా సిట్ ఆరా తీయనుంది. అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాతో నిందితులకు ఏమైనా పరిచయాలు ఉన్నాయా? అన్న లింకులపైనా సిట్ బృందం ఫోకస్ చేయనుంది. సిట్ ఏర్పాటు చేయడంతో ఈ కేసులో మరికొంతమంది రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందా? అన్న ఉత్కంఠ నెలకొంది.



# గన్‌తో కాల్చుకున్న వ్యక్తి

**టి మీడియా, మార్చి 17 , న్యూఢిల్లీ బ్యూరో :**
ఓ ఫ్రెండ్ వీడియో రికార్డ్ చేస్తుండగానే.. ఢిల్లీలోని ఓ వ్యక్తి గన్‌తో తన ఛాతిలో కాల్చుకున్నాడు. ప్రస్తుతం ఈ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతోంది. వీడియో తీస్తున్న వ్యక్తికి.. తన మిత్రుడు ఏం చేస్తున్నాడో తెలియకుండా ఆ ఘటన జరిగిపోయింది. ఒళ్లు జలదరించే రీతిలో ఉన్న వీడియోలో.. ఓ వ్యక్తి పిస్తోల్‌లోని మ్యాగ్జిన్ లోడ్ చేశాడు. ఆ తర్వాత ఆ వెపన్‌ను తన ఛాతిలో పెట్టుకుని ట్రిగ్గర్ నొక్కాడు. మ్యాగ్జిన్‌లోకి ఎలా బుల్లెట్ పెట్టారో వీడియో తీస్తున్న వ్యక్తి చెప్పాడు. బటన్ క్లిక్ చేస్తే అది లోపలికి వెళ్తుందని పేర్కొన్నాడు. చూడటానికి ఫిట్‌గా ఉన్న వ్యక్తి.. సైలెంట్‌గా గన్ తీసి తన ఛాతిలో కాల్చుకునే ప్రయత్నం చేస్తాడు.ఆ సమయంలో వీడియో తీస్తున్న వ్యక్తి ఫైరింగ్ చేయవద్దు అంటాడు. కానీ కొన్ని క్షణాల తర్వాత ఆ వ్యక్తి గన్‌ను ఛాతిలో ఎడమవైపు పెట్టుకుని కెమెరాకు స్మైల్ ఇస్తూ ట్రిగ్గర్‌ను సడెన్‌గా నొక్కేస్తాడు. అతని శరీరం నుంచి రక్తం చిందే మూమెంట్ కూడా వీడియోకు చిక్కింది.గన్‌తో కాల్చుకున్న వ్యక్తిని పవన్‌గా గుర్తించారు. న్యూ అశోక్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ వ్యక్తి మరణించినట్లు తేల్చారు. వీడియోలో ఉన్న పిస్తోల్‌కు లైసెన్స్ ఉంది. ఆ వీడియో తీస్తున్న వ్యక్తిదే ఆ పిస్తోల్. ఈ ఘటనకు చెందిన దర్యాప్తు చేపడుతున్నారు.

# మాదకద్రవ్యాలు వద్దు మానవ మనుగడే ముద్దు

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తి ఎన్ ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో పెద్దగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా వాలంటీర్స్, గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్ చే సామాజిక చైతన్య ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో మాదకద్రవ్యాల నిషేధం అనే అంశంపై మాదక ద్రవ్యాలు- మారణ హోమాలు, మాదకద్రవ్యాలు వద్దు మానవమనగడే ముద్దు, అనే అంశాలతో కూడిన స్లొగన్స్ ఇస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో గ్రామంలోని వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు, యువకులు కూడా పాల్గొని గ్రామ అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించారు. భోజనానంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్, డాక్టర్ జి సుష్మ వాలంటీర్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలుగా సమాజంలో రాణించాలి అని నాటి సమాజంలో మహిళలు మెలుకువతో ఉండాలి అని ఏ ఆపద ఎక్కడి నుండో వస్తుందో తెలియదు అని ప్రతి ఆడ వాళ్లు జాగ్రత్త ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అందరూ పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు పంపిణీ చేసిన ఖాదర్ పాష

**టీ మీడియా,మార్చి 17, వనపర్తి బ్యూరో :**



రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని, పండుగ వేళ పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆయన నివస0లో పేద ముస్లింలకు తనవంతు బాధ్యతగా 'జకాత్' ద్వారా ఎంపిక చేసిన పలు పేద కుటుంబాలకు,బియ్యం, కందిపప్పు, గోధుమపిండి, మంచి నూనె, సెగలు చక్కెర, నిత్యావసర రేషన్ సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఖాదర్ పాష మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 250. మంది కిపైగా రంజాన్ మాసం దానధర్మాలకు, త్యాగానికి ప్రతీక. సమాజంలో ఆకలితో ఉన్న వారికి సాయం చేయడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత. పండుగ రోజున ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండాలనే ఆశయంతో ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నాం. అని భవిష్యత్తులో కూడా వనపర్తి ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు.గత ఐదు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం చేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మరణం దురదృష్టకరం




**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాండేశ్వరి రెడ్డి మృతి చెందడం దురదృష్టకరమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.అనారోగ్యంతో హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 11:30 గంటలకు మృతి చెందడం విషాదకరమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకొని కుమారుడు యుగంధర్ రెడ్డి తో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ పరామర్శలో ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రంగాపురం రామచంద్రారెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఐక్యవేదిక

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



జయచంద్రుడి తల్లి మరణించిన సమయంలో అందుబాటులో లేనందున ఈ మంగళవారం ప్రత్యేకంగా సహచరులతో కలిసి జయచంద్రుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె లేని లోటును తీర్చలేమని వారికి ధైర్యం చెప్పడం జరిగింది.కలిసిమెలిసి పెరిగామని ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన వారిని ఓదార్చడం జరిగిందని డా:సతీష్ యాదవ్ తెలిపారు.ఆయన వెంట పోలికపాడు సర్పంచ్ బంగారయ్య,మైబుస్, గోపాల్పేట మండల కొంకి రమేష్, వెంకటేశ్వర్లు, రాజనగరం రవి, ప్రసాద్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు సంస్కృతి సాంప్రదాయాలు

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



ఉగాది పండుగ సందర్భంగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అధ్యక్షతన పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొ సందేశాన్ని అందించారు.జ్యోతి ప్రజ్వలన చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నవతరం కవులు, సాహితీవేత్తలు వినిపించిన కవితలను ఆలకించి వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ యుగానికి ఆదిగా నాంది పలుకుతున్న ఉగాదికి స్వాగతం. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు విజయాలు కలగాలి.సాహిత్యములో గాంభీర్యం,పట్టు ఉన్న కవితలు ప్రశంసనీయం. ప్రజలకు సరళమైన భాషలో కవిత్వం చెప్పడం నైపుణ్యంతో కూడుకున్నది.ఈ కార్యక్రమములో వాకిటి.శ్రీధర్, నందిమల్ల అశోక్,గంధం.పరంజ్యోతి,నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,హేమంత్ కుమార్, మంద.రాము,చిట్యాల.రాము,ముద్దుసార్ నారాయణ రెడ్డి,డాక్టర్. వీరయ్య,ఖాజా మైనుద్దీన్, బైరోజు.చంద్రశేఖర్ ,కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# కళాకారులకు సన్మానం

**టీ మీడియా మార్చి 17 పెబ్బేరు**



మంగళవారం పెబ్బేరు పట్టణంలో సరస్వతి కళా సమితి వారికి సన్మానకార్యక్రమం సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు ..పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో పెబ్బేర్ లో వనపర్తి జిల్లా రంగస్థల కళాకారులను ఆయన ఘనంగా సన్మానించారు రంగస్థల కళకు సేవలందిస్తున్న జిల్లా కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎల్ ఉమామహేశ్వర్ సర్వారెడ్డి సితార వెంకటేశ్వర్లు తదితరులను శంకర్ గౌడ్ పూల మాల శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్ రాములు గోవర్ధన్ చారి శ్రీనివాస్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అరె మామా-కర్రీ పాయింట్

• మూసేశారు-ఇప్పుడెలా

**టి మీడియా, మార్చి 17 ,హైదరాబాద్ బ్యూరో :**
పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వల్ల హైదరాబాద్?లో ఉన్న కర్రీ పాయింట్లు వంట గ్యాస్? కొరత ఎదుర్కొంటున్నాయి. నగరంలో ఉన్న కర్రీ పాయింట్లు దాదాపుగా మూతపడగా, మరికొన్ని చోట్ల మెనూను సగానికి పైగా తగ్గించారు. ఎక్కడా గ్యాస్? దొరకకపోవడంతో కొందరు నిర్వాహకులు కట్టెల పొయ్యిపై చేస్తూ పూట గడుపుతున్నారు. ఇక కూకట్?పల్లి, కేపీహెచ్?బీ కాలనీ, అమీర్?పేట్?, ఎస్?ఆర్?నగర్?, ఎల్?బీనగర్?, ఆశోక్?నగర్?, వనస్థలిపురం వంటి పలు ప్రాంతాల్లో వందల సంఖ్యలో కర్రీ పాయింట్లు ఉన్నాయి. హైదరాబాద్?లో ఉన్న నిరుద్యోగులు, బ్యాచిలర్లు, ఇతరులు కూడా అధిక శాతం మంది ఈ కర్రీ పాయింట్లపై ఆధారపడుతుంటారు. ఎన్నో కుటుంబాలు దూర ప్రాంతాల నుంచి వలసొచ్చి, కర్రీ పాయింట్లు, క్లౌడ్? కిచెన్?లు వంటి వ్యాపారాలు చేస్తున్నారు.గ్యాస్? బుక్? చేసినా దొరకడం లేదు. ఇప్పుడైతే కట్టెల పొయ్యితో నడిపిస్తున్నాం. ఈ గ్యాస్? కొరత వల్ల మెనూ సగానికి తగ్గించాం. గతంలో రోజూ రూ.2-3 వేల వరకు వ్యాపారం ఉండేది. కానీ ఇప్పుడు అన్ని రకాల కర్రీలు లేకపోవడం వల్ల కొనే వారు కూడా తగ్గిపోయారు." -రమణ, కర్రీ పాయింట్? నిర్వాహకుడు




**గ్యాస్? కొరతతో కర్రీ పాయింట్లు క్లోజ్**
కర్రీ పాయింట్లు, హోటళ్లు, టిఫిన్? సెంటర్లు, టీ కొట్టు పెట్టుకుని వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. వీటన్నింటి కోసం ఉదయం పెట్టుబడి పెట్టి సాయంత్రానికల్లా కూలి గిట్టుబాటు అయ్యేలా చూసుకుంటారు. దానితో వచ్చిన ఆదాయంతో వారి పిల్లల చదువులు, కుటుంబాలను పోషించుకుంటున్నారు. కానీ దాదాపు వారం రోజుల నుంచి వాణిజ్య సిలిండర్లు బుకింగ్? ఆగిపోవడంతో చేసేదేమీ లేక హోటళ్లు బంద్? పెడుతున్నారు. ఇలా అయితే నగరంలో ఉండే వారి అద్దెలు, విద్యుత్తు, పెట్టుబడి, ఇతరత్రా ఖర్చులన్నీ మీద పడనున్నాయి.

**బ్లాక్?లో గ్యాస్ -? ధరలు పెంపు**
ప్రస్తుతం తలెత్తిన గ్యాస్? సమస్యల వల్ల కర్రీ పాయింట్లు, హోటళ్లు, ఫాస్ట్? ఫుడ్? సెంటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నగరంలో రెస్టారెంట్లు మూతపడటంతో జొమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఆర్డర్లు 50-60 శాతం పడిపోయాయి. కొరతను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమంగా సిలిండర్లను నిల్వ చేసి, ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నగరంలో పెద్ద పెద్ద హోటళ్లు ఏదోలా నెట్టుకొస్తుండగా మధ్యరకం, చిన్న హోటళ్ల నిర్వాహకులకు గ్యాస్? వల్ల ఇబ్బందిగా మారుతోంది. కొందరు బ్లాక్?లో గ్యాస్? కొని అల్పాహార పదార్థాల రేట్లు పెంచుతున్నారు. దీంతో ఈ ఇబ్బందులు భరించలేని కొందరు మాత్రం తమ వ్యాపారాన్ని కొన్ని రోజుల వరకు మూసేస్తున్నారు.

**గ్యాస్ సిలిండర్ల కోసం ఎదురుచూపులు**
ఓవైపు గ్యాస్? సిలిండర్? ధరలు పెరిగి ఆందోళనకు గురి చేస్తుంటే, మరోవైపు ప్రస్తుత అవసరాలకు సిలిండర్? లభిస్తుందో లేదో అనే భయం వినియోగదారులకు మరింత పెరిగింది. ఇంతకు ముందు బుక్? చేస్తే రెండు రోజులకే సిలిండర్? వచ్చేది. కానీ ఇప్పుడు 4-5 రోజులు పడుతుందని, ఇతర మార్గాల ద్వారా అదనంగా డబ్బులు చెల్లించాల్సి వస్తుందేమో అని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బుక్? చేసుకున్న వినియోగదారులు ఖాళీ సిలిండర్లు తీసుకొని సంబంధిత గ్యాస్? ఏజెన్సీ గోదాములు, కార్యాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు.

# ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు తీర్పు

**టి మీడియా, మార్చి 17 ,న్యూఢిల్లీ బ్యూరో :**




చిన్నారులను దత్తత తీసుకునే మహిళలకు సంబంధించి ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే ప్రసూతి సెలవులకు అర్హత అనే నిబంధన సరికాదని, దీనికి అనుమతించే సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునేందుకు అర్హత ఉంటుందని తెలిపింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచనదత్తత తీసుకున్న బిడ్డకు కన్న బిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదని, ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని జస్టిస్? జేబీ పార్దివాలా, జస్టిస్? ఆర్? మహదేవన్?తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. నందూరి హంసనందిని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్?పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే సామాజిక భద్రత చర్యగా పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు సూచించింది. అయితే, 1961 నాటి మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు (మూడు నెలలు) వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఇంకా ఈ చట్టం ప్రకారం అర్హులైన మహిళలకు 26 వారాలు వేతనంతో కూడిన సెలవుకు హక్కు కల్పిస్తుంది. ఇది ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలోని అన్ని కార్యాలయాలకు వర్తిస్తుంది. పితృత్వ సెలవుపై ప్రైవేట్ రంగానికి సంబంధించి ఎలాంటి చట్టం లేకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల వేతనంతో కూడిన పితృత్వ సెలవుకు అర్హత ఉంది. ఒకవేళ ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని పొందడానికి సరైన నిబంధనలు లేవు.

**రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**
అంతకుముందు రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థినులు, మహిళా ఉద్యోగులకు రుతుక్రమ సెలవులు తప్పనిసరి చేస్తూ జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించింది. చట్టబద్ధంగా దీన్ని తప్పనిసరి చేస్తే మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని, ఈ చర్య మహిళల పట్ల లింగ వివక్షకు దారితీసే ప్రమాదం ఉందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. శైలేంద్ర మణి త్రిపాఠీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. రుతుక్రమం అనేది మహిళలకు జరుగుతున్న చెడుగా, భయాన్ని సృష్టించేలా, వారిని తక్కువ చేసి చూపేలా ఈ తరహా పిటిషన్లు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేరళలోని పాఠశాలలతో పాటు పలు ప్రైవేట్ కంపెనీలు ఇప్పటికే స్వచ్ఛందంగా మహిళలకు రుతుక్రమ సెలవులు ఇస్తున్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ, సంస్థలు స్వచ్ఛందంగా ఈ సెలవులు ఇస్తే అది అద్భుతమైన విషయమని అన్నారు. కానీ, చట్టప్రకారం దీన్ని తప్పనిసరి చేసిన మరుక్షణం మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, న్యాయవ్యవస్థల్లోనూ వారిని తీసుకోరని, దాంతో వారి కెరీర్ ముగుస్తుందని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళల వృత్తిపరమైన ఎదుగుదలపై ఇలాంటి నిబంధనలు ప్రతికూల ప్రభావం చూపుతాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

# విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి

**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ కేంద్రంలో ఉన్న తాళ్లచెరువు కట్ట పై గత 2 వారాలుగా దాదాపు 20 వీధి లైట్లు రాత్రి సమయంలో వెలగకపోవడం వల్ల ఆ ప్రాంతమంతా చిమ్మ చీకటిగా మారింది, స్థానికుల సమాచారం మేరకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ - వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు సోమవారం రాత్రి సంస్థ రాష్ట్ర కార్యదర్శి జి.టి. శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్ల శైలన్ కుమార్ పరిశీలించి ఈ పరిస్థితి కారణమైన విద్యుత్ సౌకర్యం లేకపోవడం ద్వారా ప్రతిరోజూ ఆ మార్గంలో ప్రయాణించే పాదచారులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున ప్రజల భద్రత బాధ్యతగతాళ్లచెరువు కట్టపై పనిచేయకుండా ఉన్న వీధి విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మత్తు చేసి లేదా కొత్త లైట్లు ఏర్పాటు చేయుటకు సంబంధిత వనపర్తి మున్సిపల్ కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రజలకు భద్రత కల్పించవలసిందిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ తరఫున మున్సిపల్ కమీషనర్ కు వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# మోయినాబాద్ డ్రగ్స్ కేసు..

• 9 మంది అధికారులతో సిట్ ఏర్పాటు

**టి మీడియా, మార్చి 17 , మోయినాబాద్ :**



రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన మోయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు ను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సిట్ ఏర్పాటు చేసింది. రిమాండ్‌లో ఉన్న నిందితులను విచారించడం, డ్రగ్స్ పార్టీపై లోతుగా విచారణను జరపడం కోసం తొమ్మిది మంది అధికారులకు బాధ్యతలు అప్పగించింది. సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం ఈ కేసును దర్యాప్తు చేయనుంది.సిట్ చీఫ్‌గా చీఫ్‌గా చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ వ్యవహరించనున్నారు. సభ్యులుగా గ్రేహౌండ్స్ కమాండర్ రవీందర్ రెడ్డి, షాద్‌నగర్ డీసీపీ శిరీష, ఈగల్ డీఎస్పీలు బుచ్చయ్య, హరీశ్ చంద్రారెడ్డి, మోయినాబాద్ ఎస్‌హెచ్‌వో మల్లిఖార్జున, ఎస్ఐలు కోటేశ్వర్ రావు, వెంకన్న, సదత్ అలీలు ఎంపికయ్యారు.పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుఉన్నాయని సిట్ ఆరోపించింది. వెంటనే రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌ను సీజ్ చేయాలని రెవెన్యూ అధికారులకు సిట్ లేఖ రాసింది. ప్రధాన నిందితులు పైలట్ రోహిత్ రెడ్డి సోదరుడు రితేశ్ రెడ్డి, నమిత్ శర్మలను ఏడు రోజులకు కస్టడీ కోరింది.అలానే రితేశ్ రెడ్డి గన్ లైసెన్స్ రద్దు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు సిట్ లేఖ రాసింది.

# రంజాన్ తోఫా అందించిన చైర్మన్


**టీ మీడియా, మార్చి 17,పెబ్బేరు:**



మంగళవారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంతో పాటు 9 గ్రామాల మసీదు ఇమామ్‌లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రంజాన్ తోఫాను అందజేయాలని కోరారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముస్లిం పెద్దలను శాలువాలతో సత్కరించి రంజాన్ తోఫాను అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను గౌరవించడం మన సంప్రదాయమని రంజాన్ పర్వదినం క్రమశిక్షణకు దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.మసీదుల నిర్వహణలో ఇమామ్‌లు చేస్తున్న సేవలు అభినందనీయమని చైర్మన్ కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కౌన్సిలర్లు పర్వీన్ షకీల్ దాసరి జమ్మలమ్మ శివ సాయి తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి బి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ రణధీర్ రెడ్డి వినయ్ కుమార్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు ఎక్కడ

**టీ మీడియా ,మార్చి 17 ,ఆత్మకూర్ :**



రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ ఫెయిల్యూర్ ప్రజాపాలన ఆరు గ్యారంటీల అమలుపర్చడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున నర్వ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అజిత్ సింహ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లో అధికారులు సైతం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఆరు గ్యారంటీలు 420 హామీలను అమలు చేయాలని ఎన్నికల్లో ప్రజలకిచ్చిన అమలయ్యేలా చూడాలని నర్వ మండల బీజేపీ పార్టీ మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ , సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు డా వెంకటేశ్వర రావు బీజేపీ ఆంజనేయులు టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు నీరజ్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీధర్ శెట్టి , మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహా, మండల బూత్ అధ్యక్షుల కో కన్వీనర్ సంజీవ్, వావిల్ల వెంకటేశ్వర రెడ్డి , చాకలి బొజ్జన్న ,పల్లె రామ్ రెడ్డి , మీసాల అశోక్ గౌడ్ సాలె బాలస్వామి లంకల్ బూత్ అధ్యక్షులు అయ్యప్ప స్వామి , నర్వ బూత్ అధ్యక్షులు కిష్టారెడ్డి , బాల్ రెడ్డి నరసింహ, అశోక్ యాదవ్ నవీన్ బీజేపీ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'లక్షకు నెలకు పది వేలు' అంటూ గాలం

- **కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన కన్సల్టెన్సీ**



**టి మీడియా, మార్చి 17, గుంటూరు :**
"లక్ష రూపాయలు కడితే చాలు. నెలకు పది వేల చొప్పున ఇస్తాం. కేవలం 20 నెలల్లో మీ డబ్బు రెట్టింపు అవుతుంది" అంటూ ఆకర్షణీయమైన మాటలు చెప్పి వందల మందికి ఓ ప్రైవేట్ సంస్థ కుచ్చుటోపీ పెట్టింది. గుంటూరులో జరిగిన ఈ ఘరానా మోసం మంగళవారం వెలుగులోకి వచ్చింది. ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన నిర్వాహకులు రాత్రికి రాత్రే బోర్డు తిప్పేశారు. దీంతో నడిరోడ్డున పడ్డామని బాధితులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ భారీ మోసానికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

**కన్సల్టెన్సీ పేరుతో వల**
గుంటూరులోని అరండల్?పేట్ 16వ లైన్లో ఈ మోసం జరిగింది. అక్కడ 'నవ్య శ్రీ వారాహి బిజినెస్ కన్సల్టెన్సీ' పేరుతో ఒక ఆఫీసు వెలిసింది. అన్నం వెంకట పూర్ణచంద్రరావు అనే వ్యక్తి మరికొందరితో కలిసి దీనిని ప్రారంభించాడు. సంస్థ తరఫున ఒక స్కీమ్ ప్రకటించాడు. లక్ష రూపాయలు ఇస్తే, వాటితో షేర్ మార్కెట్లో ట్రేడింగ్ చేస్తామని నమ్మించాడు. ఆ లాభాల్లో నెలకు రూ. 10 వేలు చొప్పున 20 నెలల పాటు చెల్లిస్తామని ఆశ చూపాడు.

**నమ్మించి ముంచేశారు**
వ్యాపారంలో ఏమైనా నష్టాలు వస్తే ఆ భారం కూడా తానే భరిస్తానని పూర్ణచంద్రరావు చెప్పేవాడు. నమ్మకం కలగడానికి చెక్కులు, బాండ్లు కూడా రాసిచ్చాడు. ఆఫీసు పెట్టినప్పటి నుంచి దాదాపు 23 నెలల పాటు కొంతమందికి క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించాడు. దీంతో జనాలకు సంస్థపై నమ్మకం పెరిగింది. చాలామంది తమ ఆస్తులు తాకట్టు పెట్టారు. మరికొందరు అప్పులు తీసుకొచ్చి మరీ ఇక్కడ కట్టారు. లాభాలు వస్తున్నాయని తమ బంధువుల చేత కూడా భారీగా డిపాజిట్లు చేయించారు. ఇలా వందల మంది నుంచి కోట్లు వసూలు చేశారు.

"ఈ కంపెనీలో రూ.లక్ష కడితే నెలకు 10 వేలు చొప్పున 20 నెలలకు రూ.2 లక్షలు ఇస్తామన్నారు. ట్రేడింగ్ లాభాల్లో పావలా వంతు మాకు ఇచ్చి, ముప్పావల వాళ్లు తీసుకుంటామన్నారు. నష్టాలు మొత్తం తానే భరిస్తానని పూర్ణచంద్రరావు చెప్పాడు. 20 మందిని ఒక గ్రూపుగా చేసి రూ.20 లక్షలు కలెక్ట్ చేస్తారు. ఆ డబ్బుతో అకౌంట్ ఓపెన్ చేసి ట్రేడింగ్ చేస్తారు. మాకు నమ్మకం కోసం చెక్కు, బాండ్ ఇచ్చారు. ఆఫీసు 23 నెలల నుంచి నడుస్తోంది. జనవరి 22న మాకు పేమెంట్స్ రావాలి, కానీ రాలేదు. ఏప్రిల్ 15 కల్లా మొత్తం క్లియర్ చేసి యథావిధిగా నడుపుతానన్నాడు. కానీ మార్చి 13వ తేదీన ఎవరికీ కనిపించకుండా వెళ్లిపోయాడు. పోలీసులే మాకు న్యాయం చేయాలి." – బాధితుడు

**మాయమాటలు, ఆపై పరారీ**
కొన్నాళ్లకు అసలు రంగు బయటపడింది. జనవరి నుంచి చెల్లింపులు ఆగిపోయాయి. నిలదీసిన వారికి బ్యాంకు సమస్యలు ఉన్నాయని మాయమాటలు చెప్పారు. వ్యాపారంలో నష్టాలు వచ్చాయని మరికొందరితో అన్నారు. ఏప్రిల్ కల్లా మొత్తం డబ్బులు చెల్లిస్తానని నమ్మించారు. తీరా మార్చి 13వ తేదీన ఎవరికీ చెప్పకుండా నిర్వాహకులు ఆఫీసుకు తాళం వేసి పరారయ్యారు. మోసపోయామని గ్రహించిన బాధితులు వెంటనే అరండల్?పేట పోలీసులను ఆశ్రయించారు. సంస్థ నిర్వాహకులపై ఫిర్యాదు చేశారు.

"నేను ఈ సంస్థలో రూ.80 లక్షలు కట్టాను. ఇప్పటివరకు సుమారు రూ.20 లక్షలు వెనక్కి వచ్చి ఉంటాయి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో డబ్బులు కట్టిన వారికి కనీసం చెక్కులు కూడా ఇవ్వలేదు. మార్చి 15 నుంచి చిన్న పేమెంట్లు ఇస్తాం, ఏప్రిల్ 15 నుంచి పెద్ద పేమెంట్లు ఇస్తామని మమ్మల్ని నమ్మించారు. ఎక్కడా ఎవరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు. పేమెంట్స్ ఆపిన తర్వాత కూడా సుమారు 2 కోట్ల రూపాయల వరకు వసూలు చేసి ఉంటాడు." – బాధితుడు



## బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు

**టీ మీడియా ,మార్చ్ 17, టేక్మల్ ప్రతినిధి:**
బఫర్ జోన్లో నిర్మాణాలను పట్టించుకోవడం లేదని మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరదిలోని కాదులూరు గ్రామానికి చెందిన రైతులు శిలపల్లి కిష్టయ్య, తలారి శంకరయ్య, గంధం బతుకమ్మలు సోమవారం తహసీల్దార్ కార్యలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సర్వేయర్, ఇరిగేషన్ అధికారులతో జెయింట్ సర్వే నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ.. గ్రామ శివారులో ఉన్న, మాలకుంట శిఖం విస్తీర్ణాన్ని కబ్జా చేసి అలాగే మాలకుంట అలుగును ఆనుకొని హైదరాబాద్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారని, దీంతో, మాలకుంట ఆయకట్టు కింద ఉన్న, వ్యవసాయ పొలాలకు దారి లేకుండా పోయిందని రైతులు అన్నారు. కావున పోలాలకు వెళ్లే దారి కోసం, అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశామని రైతులు అన్నారు. ఫిర్యాదు అందుకున్న , నీటిపారుదల టేక్మాల్ ఏఈ, సుప్రియ, సాయి తేజ, సర్వేయర్ నాగరాణి, జాయింట్ సర్వే నిర్వహించారు. మాలకుంట అలుగుతో పాటు, కుంట శిఖం పరిశీలించి, ఆలుగు ప్రాంతంలో సర్వే చేపట్టారు. మ్యాప్ ఆధారంగా, త్వరలో స్థానిక తహసీల్దార్ ఆధ్వర్యంలో పూర్తి వివరాలు వేల్లాడిస్తామని అధికారులు తెలిపారు.



## అక్రమంగా గ్యాస్ వినియోగం

- **పది మందిపై కేసు నమోదు**



**టి మీడియా, మార్చి 17 , కుత్బుల్లాపూర్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వాడుతున్న వారిపై పౌరసరఫరాల శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 10 కేసులు నమోదు చేసి, 38 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఏఎస్ఓ కళ్యాణ్, ఇన్స్పెక్టర్లు శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కార్తీక్, మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి శృతి నేతృత్వంలోని బృందం మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్, సూరారం, చింతల్, సూరారం గుట్ట, గాజులరామారం పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు.ప్రధానంగా రోడ్డు పక్కన ఉండే టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, స్ట్రీట్ సైడ్ వెండర్స్ కమర్షియల్ సిలిండర్లకు బదులుగా తక్కువ ధరకు వచ్చే డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 10 కేసులు నమోదు చేసి, మొత్తం 38 సిలిండర్లను సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాల సిలిండర్లను వ్యాపారాలకు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## సవరమ్మకు నివాళులు



**టీ మీడియా, మార్చి 17, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపల్ పరిధిలో 21వ వార్డుకు చెందినకాకులోరం సవరమ్మ కొ సోమవారం సాయంత్రం 6 గంటలకు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న 21 వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ద్యారపోగు వెంకటేష్, ద్యారపోగు బాలమ్మ, గంధం కార్తీక్, కాకులోరం సాయిలు సవరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది.

## తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వండి



**టీ మీడియా, మార్చి 17 ,ఆత్మకూరు :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఆత్మకూర్ మున్సిపాలిటీ ఆక్సిజన్ పార్క్ లో సేంద్రీయ ఎరువు తయారీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జీ. నాగమణి మాట్లాడుతూ, ఇంటింటి నుండి వచ్చే తడి చెత్తను సక్రమంగా వేరు చేసి సేంద్రీయ ఎరువుగా తయారు చేయడం ద్వారా పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రజలు తడి మరియు పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీకి సహకరించాలని ఆమె కోరారు. వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ, కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు వంటి తడి చెత్తను ఉపయోగించి సేంద్రీయ ఎరువును తయారు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా చెత్త సమస్య తగ్గడమే కాకుండా రైతులకు ఉపయోగపడే నాణ్యమైన ఎరువు అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో తడి చెత్తను సేకరించి శాస్త్రీయ విధానంలో కంపోస్ట్ తయారీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో పరిశుభ్రత పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, మెప్మా శ్రాలు పాల్గొన్నారు.

## క్రీడాకారినికు సన్మానం



**టీ మీడియా ,మార్చి 17 ,ఆత్మకూరు :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి డిస్ట్రిక్ట్ కలెక్టరేట్లో ఆత్మకూరుకు చెందిన ఐశ్వర్య ను వాలీబాల్ స్పోర్ట్స్ లో ప్రతిభ చూపినందుకు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానించరు.

## గ్యాస్ సిలిండర్ల కొరత

- **ఉదయం నుంచే పడిగాపులు**




**టి మీడియా, మార్చి 17 , మొయినాబాద్:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా మారింది. సిలిండర్ కోసం స్థానికులు ఉదయం నుంచే గ్యాస్ ఏజెన్సీల(+ఖుం ాాస్త్రవఅఎిఅవం) వద్ద బారులు తీరుతూ పడిగాపులు కాస్తున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి రావడంతో అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ముందుగా బుక్ చేసిన సిలిండర్లు కూడా సమయానికి అందకపోవడంతో ప్రజలు నేరుగా ఏజెన్సీల వద్దకు వెళ్లి నిలబడాల్సి వస్తోంది. కొందరు వినియోగదారులు రెండు నుంచి మూడు రోజులుగా తిరుగుతున్నా సిలిండర్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కూడా గ్యాస్ సరఫరాలో ఆలస్యాలుచోటు చేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత కూడా 10 రోజులు వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సమాచారం. ఈ పరిస్థితికి అంతర్జాతీయ స్థాయిలో ఎల్పీజీ సరఫరా లోపాలు, డిమాండ్ పెరగడం ప్రధాన కారణాలుగా అధికారులు చెబుతున్నారు. స్థానికులు తక్షణ చర్యలు తీసుకుని సరఫరా పెంచాలని అధికారులను కోరుతున్నారు. గ్యాస్ కొరతను నియంత్రించేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రూ.కోటి దోపిడీలో దొరికిన దొంగలు

- **77.30 లక్షలు స్వాధీనం**



**టీ మీడియా ,మార్చ్ 17, హైదరాబాద్ :**
కూకట్?పల్లిలో పెద్ద మొత్తంలో నగదు దోపిడీ జరిగింది. ద్విచక్ర వాహనంపై బాక్సులో రూ.కోటి నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి గుర్తు తెలియని మరో నలుగురు ఆగంతకులు దోచుకుపోయారు. పోలీసుల వివరాల ప్రకారం, బహదూర్పురాకు చెందిన ఖుస్రోద్దీన్, అజీముద్దీన్ సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై డబ్బు తీసుకెళ్తుండగా గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. కూకట్?పల్లి మెట్రో పిల్లర్? నెంబర్? 836 వద్దకు చేరుకోగానే 2 బైకులపై నలుగురు దుండగులు వచ్చి వారిని అడ్డగించారు. అనంతరం వారి కళ్లలో కారం చల్లి, వారి వద్ద ఉన్న కోటి రూపాయల నగదును లాక్కొని పరారయ్యారు.

**రంగంలోకి 4 బృందాలు**
ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కోసం సీసీఎస్, కూకట్పల్లి పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా, ఫోన్ లోకేషన్స్ ఆధారంగా నిందితులను గుర్తించారు. సోమవారం రాత్రే నలుగురిని అరెస్టు చేశారు.

**దర్యాప్తులో షాకింగ్ న్యూస్**
విచారణ చేపట్టిన పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. ఈ దోపిడీకి మూల కారణం ద్విచక్ర వాహనంపైన ఉన్న ఖుస్రోద్దీన్ అని తెలిసింది. ఖుస్రోద్దీన్ మరో ఎనిమిది ముందుగానే ప్లాన్ వేసుకొని ఈ పన్నాగానికి ఒడిగట్టారు. ఖుస్రోద్దీన్ ఇచ్చిన సమాచారంతోనే వారిని అడ్డుకొని కళ్లలో కారం చల్లి నిందితులు దోపిడీ చేశారు. కాజేసిన డబ్బు వేరొకరికి ఇచ్చి లక్నో పారిపోయేందుకు రూ.5 లక్షలతో శంషాబాద్ విమానాశ్రయంకి వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని మొత్తం 77.30 లక్షలు, రూ. 39,195 విలువగల విమాన టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. దోపిడీలో పాల్గొన్న 9 మందిలో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఐదుగురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టైన వారిలో ఒమర్ షరీఫ్, గౌస్ సద్దాం, అబ్దుల్ హమీద్, ఖుస్రోద్దీన్ ఉన్నారు. నిందితులంతా హైదరాబాద్?కు చెందినవారే అని పోలీసులు తెలిపారు.పీఠ నగదు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తీసుకెళ్తున్నారు, ఆ డబ్బు ఎవరిది, ఎవరికి ఇవ్వాల్సిందో వంటి అంశాలపై కూడా పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. మరోవైపు ఎవరి ఆదేశాలతో డబ్బులు ఎక్కడి నుంచి ఎక్కడికి చేరవేస్తున్నారనే కోణంలో బాధితులను పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మిత్ర బంధం-'మత్తు' బంధం

- **నేపథ్యాలు వేరు, వ్యాపారాలు సేమ్**



**టి మీడియా, మార్చి 17 ,హైదరాబాద్ బ్యూరో :**
రాజస్థాన్? స్థిరాస్తి వ్యాపారి, బెంగళూరు న్యాయవాది, ఏలూరు ఎంపీ, తాండూరు మాజీ ఎమ్మెల్యే. ప్రాంతాలతో సంబంధం లేని వీరి మధ్య బలమైన మత్తు బంధం ఏర్పడింది. వీరితో పాటు రోహిత్ ?రెడ్డి ఫాంహౌస్?లో పోలీసులకు చిక్కిన మరో ఏడుగురు వ్యక్తులకు వేర్వేరు నేపథ్యాలు ఉండటం గమనార్హం. వీరందరికీ రకరకాల వ్యాపారాలు ఉన్నాయి. అయితే ఇంచుమించు అందరికీ స్థిరాస్తి వ్యాపారాలు ఉన్నాయని తెలుస్తోంది. వీరంతా వ్యాపారాల సెటిల్?మెంట్ల గురించి తరచూ కలుసుకునే వారని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. గతంలోనూ హైదరాబాద్? వచ్చినప్పుడు రోహిత్? రెడ్డి ఫాంహౌస్?లోనే పార్టీలు చేసుకునే వారని తెలిసింది. హైదరాబాద్?లోనే కాకుండా దేశంలోని ప్రముఖ నగరాలైన ఢిల్లీ, బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ తరచూ ఇలాంటి పార్టీలు జరిగేవని సమాచారం.

**నిరంతరం దాడులు చేస్తున్నా**
మరోవైపు ఇటీవల తెలంగాణ పోలీసులు డ్రగ్స్?పై కఠినంగా వ్యవహరిస్తున్నారు. 'ఈగల్'? పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి నిరంతరం దాడులు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా మహానగరం శివార్లలోని ఫాంహౌస్?లలో జరిగే రేవ్ పార్టీల గుట్టు రట్టు చేస్తున్నారు. అయినప్పటికీ ఏమాత్రం సంకోచించకుండా, తాను లోక్??సభ సభ్యుడిని అనే స్పృహ కూడా లేకుండా మత్తు పార్టీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్? రావడంపై పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఓడిపోవడం, దుబాయ్?లో తన వ్యాపారాలు ఆశాజనకంగా లేకపోవడం, ఇక్కడా సొంత స్థిరాస్తి వ్యాపారంలో పెద్దగా పురోగతి లేకపోవడంతో వీటికి సంబంధించిన కార్యకలాపాలన్నీ కొంతకాలంగా రోహిత్?రెడ్డి తన ఫాంహౌస్?లోనే నిర్వహిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే తరచూ పార్టీలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

**అందుకే దొరికిపోయారు**
ఇదంతా మామూలు వ్యవహారంగా మారిందనే మొండి ధైర్యంతోనే పుట్టా మహేశ్?తో పాటు మిగతా వారికి సైతం ఎలాంటి అనుమానం రాలేదని పోలీసు అధికారి వ్యాఖ్యానించారు. అందుకే తమకు దొరికిపోయారని తెలిపారు. ఇదిలా ఉంటే ఫాంహౌస్? పార్టీ కోసం రోహిత్?రెడ్డి కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు. కౌశిక్?రవి సిమ్లా నుంచి సరకు తీసుకొని రాగానే శనివారం పార్టీ ఖాయమైంది. ఈ నేపథ్యంలో లోక్?సభ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన పుట్టా మహేశ్?కు తన స్నేహితుడు రోహిత్ ?రెడ్డి నుంచి పిలుపు రాగానే మరో స్నేహితుడు, ఢిల్లీలో ఉంటున్న రాజస్థాన్? వాసి నమిత్? శర్మతో కలిసి హైదరాబాద్?లోని ఫాంహౌస్?కు వచ్చినట్లు అనుమానిస్తున్నారు. దీన్ని నిర్ధారించుకునేందుకు వారి ప్రయాణ వివరాలను ఆరా తీస్తున్నారు.

**ఏం జరిగిందంటే**
రోహిత్? రెడ్డి శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్? మండలం అజీజ్?నగర్?లోని ఫాంహౌస్?లో స్నేహితులకు పార్టీ ఇవ్వాలనుకున్నారు. దీనికోసం ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్? కుమార్, రోహిత్ ?రెడ్డి సోదరుడు రితేశ్? రెడ్డి, అమీర్?పేటకు చెందిన విజయకృష్ణ, పుప్పాలగూడకు చెందిన అర్జున్ ?రెడ్డి, మణికొండకు చెందిన వ్యాపారులు రమేశ్?, వరమాచినేని శ్రవణ్ ?కుమార్, ఢిల్లీకి చెందిన వ్యాపారి నమిత్ ?శర్మ, బెంగళూరుకు చెందిన న్యాయవాది కౌశిక్? రవి, వికారాబాద్? జిల్లా కన్యాలాల్?బాగ్?కు చెందిన శరత్?కుమార్?, ఫిల్మ్?నగర్?కు చెందిన ప్రియాంకా రెడ్డి ఫాంహౌస్?కు వచ్చారు. ఈ పార్టీకి విదేశీ మద్యం తీసుకువచ్చారు.

**తుపాకీతో కాల్చిన ఢిల్లీవాసి నమిత్శర్మ**
ఇక్కడ డ్రగ్స్? వినియోగిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్?, చేవెళ్ల, శంషాబాద్? ఎస్?వోటీ మొయినాబాద్? పోలీసులు సుమారు 40 మంది సోదాలకు వెళ్లారు. నేరుగా సోదాలకు వెళితే నిందితులు తలో దిక్కుకు పారిపోతారని ఫాం?హౌస్? చుట్టూ ఉన్న గోడ దూకి లోపలికి ప్రవేశించారు. పార్టీ జరిగే క్రమంలో మూడుసార్లు పేలుళ్ల శబ్దం వినిపించింది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ సమయంలో నమిత్?శర్మ పోలీసులవైపు తుపాకీతో ఒక రౌండ్? కాల్చాడు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోనికి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో డ్రగ్స్? వినియోగించారనే అనుమానంతో పార్టీకి వచ్చిన 11 మందికి పరీక్షలు జరపగా, వారిలో ఆరుగురికి పాజిటివ్? వచ్చింది.

## మీ గురించి రాష్ట్రమంతా తెలుసు

**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**టి మీడియా, మార్చి 17 , హైదరాబాద్:**
ప్రభుత్వ హామీలు నెరవేర్చట్లేదని ఆరోపించడం సరికాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరిందనేది లెక్కల్లో చెబుతామన్నారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాల్లో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. గతంలో పెండింగ్ పెట్టిన వడ్డీ లేని రుణాలను తాము క్లియర్ చేస్తున్నామని గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క వివరించారు.ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కేటీఆర్ దారి తప్పారని అనిపిస్తోందని విక్రమార్క సూచించారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించి గత ప్రభుత్వానికి ఆలోచన లేదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా మంత్రులను తీసుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలను మహాలక్ష్మల్లా గౌరవిస్తున్నామని భట్టి విక్రమార్క వివరించారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే కుటుంబ బాగుపడుతోందన్నారు. ఏడాదికి 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళలకు ఇప్పించే చర్యలు చేపట్టామని తెలిపారు. మహిళలకు ఇప్పటివరకు రూ. 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇప్పించామని స్పష్టం చేశారు. మహిళల పట్ల చులకనగా మాట్లాడటం సరికాదని భట్టి విక్రమార్క హెచ్చరించారు. మీ ఇంటి ఆడబిడ్డపై ఎలాంటి గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోందని ఆరోపించారు. మీ వ్యాఖ్యలు కోట్లాది మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తోందని వెల్లడించారు.

## 291 మంది అభ్యర్థులతో టీఎంసీ జాబితా

### భవానీపూర్ బరిలో మమత- సువేందుతో మళ్లీ ఢీ




**టి మీడియా, మార్చి 17 , కోల్కతా :** బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం 291 మంది అభ్యర్థుల పేర్లతో తృణమూల్ కాంగ్రెస్ (టటెఎంసీ) పార్టీ జాబితాను విడుదల చేసింది. మంగళవారం మీడియా సమావేశం వేదికగా ఈ జాబితాను టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. మిగతా మూడు సీట్లను తమ మిత్రపక్షం భారతీయ గోర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చా (బీజీపీఎం)కు ఇచ్చామని ఆమె తెలిపారు. డార్జిలింగ్, కుర్సేఓంగ్, కాలిమ్ పోంగ్ స్థానాల్లో బీజీపీఎం పోటీ చేస్తుందని వెల్లడించారు. టీఎంసీ జాబితా ప్రకారం, భవానీపుర్ అసెంబ్లీ స్థానం నుంచి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. అక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా, రాష్ట్ర విపక్ష నేత సువేందు అధికారి బరిలోకి దిగారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ స్థానంలో దీదీని సువేందు ఓడించారు. దీంతో ఈసారి నందిగ్రామ్తో పాటు భవానీపుర్ సీటును ఆయనకే బీజేపీ పెద్దలు కేటాయించారు.

**ఈసీ పావులు కదిపినా బీజేపీకి ఛాన్స్ లేకుండా పోయింది**
బీజేపీ పాలనా వైఫల్యం వల్లే భారతదేశంలో ఎల్పీజీ వంటగ్యాస్ సంక్షోభం ఏర్పడిందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటే, వంటగ్యాస్ సంక్షోభాన్ని సృష్టించొద్దని బీజేపీకి ఆమె సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనంలోకి వెళ్లేందుకు బీజేపీ భయపడుతోందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బంగాల్లో చాలా తెలివిగా పావులు కదిపిందని, అయినా బీజేపీకి ఛాన్స్ లేకుండా పోయిందని మమత ఎద్దేవా చేశారు. గత ఎన్నికల కంటే ఈసారి బీజేపీ అసెంబ్లీ సీట్లు తగ్గిపోతాయన్నారు. ఇది బంగాల్ అస్తిత్వానికి సంబంధించిన ఎన్నిక అని, ఇందులో ఢిల్లీ లడ్డూ గెలవదని, బంగాలే గెలుస్తుందని దీదీ విశ్వాసం వెలిబుచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తనకు ఉండే అధికారాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తోందని ఆమె తెలిపారు.

**ఏదైనా జరిగితే, నిందలు నాపై మోపొద్దు**
"నా సర్వ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాక్కుంది. ఒకవేళ రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు వస్తే, ఎవరు బాధ్యత తీసుకోవాలి? ఒకవేళ శాంతిభద్రతల సమస్య తలెత్తితే, ఎవరు బాధ్యత తీసుకోవాలి? నా ప్రభుత్వంలోని అధికారులంతా బంగాలీలే, చివరకు వాళ్లను కూడా తొలగించారు. ఇక వినీత్ కుమార్, మురళీధర్ లాంటి బంగాలీయేతర అధికారులను సైతం లాక్కున్నారు. కేంద్ర భద్రతా బలగాలను రాష్ట్రంలో మోహరించారు. వాళ్ల బాధ్యతను ఎవరు తీసుకుంటారు? బయటి వాళ్లు బంగాల్లో ఉన్నారు. వాళ్ల దగ్గర డబ్బులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఒకవేళ ఏదైన జరిగితే, నిందలు నాపై మోపొద్దు" అని సీఎం మమత వ్యాఖ్యానించారు.